ఓయో హోటల్‌లో అగ్నిప్రమాదం

మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

రాయదుర్గం, మే 2 (ఆంధ్రజ్యోతి) : గచ్చిబౌలి అంజయ్య నగర్‌లోని ఓ ఓయో హోటల్‌లో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. మొదటి అంతస్తు గదిలో మంటలు చెలరేగి కొద్ది సేపటికి హోటల్ అంతటా భారీగా పొగ వ్యాపించింది. పొగతో హోటల్‌లో ఉన్న అతిథులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. హోటల్‌లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

నేడు నీట్.. పరీక్ష సెంటర్ల వద్ద ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, మే 2 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ సందర్భంగా ఆదివారం గ్రేటర్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. సైబరాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో జీరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలని, ఐదుగురికి మించి గుమికూడొద్దని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

హత్య చేసి.. ఇంట్లో పూడ్చిపెట్టి

ఇద్దరి మధ్య ఘర్షణ.. మద్యం మత్తులో ఘాతుకం
దుర్వాసనతో నెల రోజుల తర్వాత వెలుగులోకి..
వివరాలు వెల్లడించిన మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్

అడ్డగుట్ట, మే 2 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఇద్దరి మధ్య తలెత్తిన వివాదం ఒకరి హత్యకు దారితీసింది. మృతదేహంతో ఇబ్బందులొస్తాయని ఇంట్లోనే గోడ కట్టి పూడ్చాడు. దుర్వాసన రావడంతో నెల రోజుల తర్వాత విషయం బయటింది. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి జోన్ డీసీపీ కార్యాలయంలో శనివారం డీసీపీ శ్రీధర్ కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం సిరనాగండ్ల గ్రామానికి చెందిన మల్లేష్ బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జేకే కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు ఏడాది కాలంగా ఉంటున్నాడు. నేరేడ్‌మెట్ ఏరియాలోనే కూలీ పని చేసుకుటూ జీవనం సాగిస్తున్నాడు. పాత కేసుల కారణంగా భార్యపిల్లల్ని వదిలేసి ఒక్కడే ఉంటున్నాడు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన వెంకటరమణ కూడా మౌలాలిలో ఉంటూ నేరేడ్‌మెట్‌లో కూలీ పని చేసుకుంటున్నాడు. వెంకటరమణ, మల్లేష్ ఇద్దరు కలిసి అప్పుడప్పుడు మందు తాగేవారు. గతేడాది డిసెంబరు 17న జేకే కాలనీలోని ఇంట్లో మద్యం తాగుతుండగా మల్లేష్ భార్యపై వెంకటరమణ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరగగా మల్లేష్ కర్రతో వెంకటరమణ తలపై కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని ఎక్కడ పడేయాలో తెలియక మల్లేష్ ఇంట్లోనే రెండు రోజులపాటు పెట్టాడు. ఎక్కడా అవకాశం దొరకడంతో బయటి నుంచి సిమెంట్ ఇటుకలు తీసుకొచ్చి వంట గదిలో ఓ చోట గోడ నిర్మించి అందులో మృతదేహాన్ని పెట్టి పూడ్చాడు. ఇంటిని ఖాళీ చేయకుండా తాళం వేసి కనిపించకుండా పారిపోయాడు. నాలుగు నెలల నుంచి అద్దె ఇవ్వకపోవడం, మల్లేష్ కనిపించకపోవడంతో ఈ ఏడాది జనవరి 17న ఇంటి యజమాని తాళం విరగ్గొట్టాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా దుర్వాసన రావడంతో గదిలో కొత్తగా నిర్మించిన గోడను కూలగొట్టారు. అందులో మృతదేహం కుళ్లిపోయి కనిపించింది. విచారణ చేపట్టిన పోలీసులు మల్లేష్‌ను పట్టుకున్నారు. నేరం ఒప్పుకోవడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు

ఉస్మానియాలో మిన్నంటిన రోదనలు

ఆరుగురి మృతదేహాలకు పోస్టుమార్టం
కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి కేటీఆర్

మృతదేహాల వద్ద నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్

మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మంగళ్‌హాట్, ఏప్రిల్ 2(ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ నెంబర్ 16 వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఆరుగురి మృత దేహాలకు శనివారం ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా బంధువులు, కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం శోకసంద్రంగా మారింది. బొల్లి శివకుమార్ (37), ఆర్.రాజేశ్వరి అలియాస్ బొల్లి లాస్య(35), బొల్లి రిషిత(7), కోడం శ్రీనివాస్(40), కోడం కృష్ణ చంద్ర(13), కోడం మాధవి(10) మృత దేహాలకు ఉస్మానియా ఫోరెన్సిక్ విభాగం వైద్యులు యాదయ్య, రాజు, మనిషా, శ్రావ్య బృందం పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించడంతో మూడు అంబులెన్సుల్లో స్వగ్రామానికి తరలించారు. శవ పరీక్షలను ఆసుపత్రి సూపరింటెండెంట్ రాకేష్ సహాయ్, ఆర్ఎంఓ రఫీ పర్యవేక్షించారు. అంతకు ముందు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉస్మానియా మార్చురీ వద్దకు చేరుకొని మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబీకులు భాగ్యలక్ష్మి, ఇతరులను ఆయన పరామర్శించి ఓదార్చారు.

సంతోషంలో విషాదం

వేసవి సెలవులు రావడంతో సంతోషంగా దైవ దర్శనానికి వెళ్లిన శివకుమార్, శ్రీనివాస్ కుటుంబాల్లో ఈ ప్రమాదం తీవ్ర నింపిందని పలువురు కన్నీటిపర్యంతమయ్యారు. లాస్య పౌర సరఫరా శాఖలో అందరితో కలివిడిగా ఉండేదని, ఆమె లేదని తెలియడంతో తోటి ఉద్యోగులు మార్చురీ వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిరిసిల్ల నుంచి పెద్ద ఎత్తున బంధువులు సైతం వచ్చారు.

గ్యాస్ దోపిడీపై నిలదీత.. పోలీసులకు అప్పగింత

● తండ్రీకొడుకులను సత్కరించిన సీపీ సజ్జనార్

తండ్రీ కొడుకులను సన్మానిస్తున్న సీపీ సజ్జనార్, చిత్రంలో గోషామహల్ ఇన్‌స్పెక్టర్

హైదరాబాద్ సిటీ, మే 2(ఆంధ్రజ్యోతి) : గ్యాస్ దోపిడీలో జరిగిన అన్యాయంపై తండ్రీకొడుకులు నిలదీసి గ్యాస్ రీఫిల్లింగ్ దొంగలను పోలీసులకు పట్టించారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్ వారిని సత్కరించి రివార్డులు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. చుడిబజార్‌కు చెందిన వ్యాపారి అశోక్ తివారీ గత నెల 21న గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేశాడు. డెలివరీ సమయంలో బరువు తక్కువగా ఉండటాన్ని ఆయన కుమారుడు 16 ఏళ్ల నమాన్ తివారి గమనించాడు. గత డెలివరీ సమయంలోనూ సిలిండర్ (30.4 కిలోలకు 28 కిలోలు) రెండు కిలోలు తక్కువగా ఉందని తన తండ్రి దృష్టికి తీసుకెళ్లాడు. తమకు గ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేసే సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీ ప్రతినిధులను ప్రశ్నించగా వారు దురుసుగా సమాధానం ఇచ్చారు. తండ్రీకొడుకులు దీనిపై ఆరా తీయగా.. సదరు ఏజెన్సీ ఉద్యోగులు గ్యాస్ సిలిండర్లను జుమేరాత్ బజార్‌లోని ఒక ఇంట్లో అక్రమంగా చిన్న సిలిండర్లలోకి వాణిజ్య అవసరాల కోసం రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సిద్ధార్థ ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీతోపాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ అక్రమ దందాను వెలుగులోకి తెచ్చిన తండ్రీకొడుకులను హైదరాబాద్ సీపీ సజ్జనార్ మెచ్చుకొని, గోల్కొండ డీసీపీ ఆధ్వర్యంలో వారికి ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందజేశారు. యూనిఫామ్ లేని పోలీసులా వ్యవహరించి, పౌర చైతన్యానికి మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. కార్యక్రమములో గోల్కొండ జోన్ డీసీపీ చంద్రమోహన్, గోషామహల్ ఎస్‌హెచ్‌వో శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

పాతబస్తీలో ఇంటిగ్రేటెడ్ భవనం

● త్వరలో ముఖ్యమంత్రితో శంకుస్థాపన : ఎంపీ అసదుద్దీన్

చార్మినార్ మే 2 (ఆంధ్రజ్యోతి) : యువత కోసం పాతబస్తీలోని ఫరూక్‌నగర్‌లో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ భవనం నిర్మిస్తామని, దానిని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శంకుస్థాపన చేయిస్తానని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. హఫీజ్ బాబానగర్ కోహినూర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ప్రజా పాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చాంద్రాయణ గుట్ట నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ ప్రతీరోజూ పాతబస్తీ చాంద్రాయణగుట్ట మీదుగా హైటెక్ సిటీ తదితర ప్రాంతాలకు వేలాది మంది ప్రయాణిస్తుంటారని, ఎల్‌బీనగర్ నుంచి ఒవైసీ చౌరస్తా హఫీజ్ బాబానగర్, చాంద్రాయణగుట్ట, బండ్లగూడ, మైలార్ దేవ్‌పల్లి ఆరాంఘర్ వరకు మరో మెట్రో రైలు పనులకు శంకుస్థాపన జరుగనుందని తెలిపారు. కార్యక్రమంలో బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, చాంద్రాయణగుట్ట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సురేందర్, ఆర్ఐ రాహుల్, పౌర సరఫరాల శాఖ అధికారి సురేందర్, మాజీ కార్పొరేటర్లు సలీమ్ బేగ్, ఫాహద్ బిన్ అబ్బాడ్, వహబ్, హఫీజ్ పటేల్, అబ్దుల్ రెహమాన్ షా, రెహమాన్, ముజిబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్లపై చర్యలు

● 184 సోషల్ మీడియా ఖాతాలు తొలగింపు

హైదరాబాద్ సిటీ, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్లు, నకిలీ పెట్టుబడి వెబ్‌సైట్‌లను ప్రోత్సహిస్తూ సోషల్ మీడియా వేదికల్లో పెయిడ్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లు నిర్వహిస్తున్న 184 సోషల్ మీడియా ఖాతాలను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు తొలగించారు. నిరంతర డిజిటల్ పర్యవేక్షణ, ఇంటెలిజెన్స్ ఆధారిత ట్రాకింగ్‌తోపాటు ఏఐ వినియోగించి సైబర్ క్రైం పోలీసులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో పెయిడ్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లు నిర్వహిస్తున్న వారిని గుర్తించారు. ఈ మేరకు ఆయా సంస్థలకు ఫిర్యాదు చేసి, వాటిని తొలగించేలా చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన ఖాతాల నిర్వాహకులపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి ఆర్థిక మార్గాలను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ తెలంగాణలో నిషేధమని, మోసపూరిత ప్రకటనలపై సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లను ప్రోత్సహించడం, షేర్ చేయడం నేరమని పోలీసులు చెబుతున్నారు.

8,40,345 కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ

హైదరాబాద్ సిటీ, మే 2 (ఆంధ్రజ్యోతి) : మూడు నెలల బియ్యం కోటాకు సంబంధించి జిల్లాలో 104.90 శాతం మందికి పంపిణీ చేసినట్లు చీఫ్ రేషనింగ్ అధికారి ఎం. రాజిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8,40,345 మంది కార్డుదారులకు.. 62,373.682 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు. గోధుమలను ఒక నెల కోటా మాత్రమే ఇప్పటివరకు పంపిణీ చేశామని, మే, జూన్ నెలల గోధుమల పంపిణీ ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల్లో ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.

సనత్‌నగర్ టిమ్స్‌లో 55 మందికి ఓపీ సేవలు

ఎర్రగడ్డ, మే 2 (ఆంధ్రజ్యోతి) : సనత్‌నగర్ టిమ్స్‌లో శుక్రవారం ప్రారంభమైన ఓపీ ట్రయల్ రన్ సేవలు కొనసాగుతున్నాయి. శనివారం 55 మంది ఓపీ సేవలు వినియోగించుకున్నారు. శనివారం ఫార్మసీ విభాగం ప్రారంభం కాగా అందులో రోగులు మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నోడల్ అధికారి మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ ట్రయల్ రన్‌లో భాగంగా ఉస్మానియా, గాంధీ తదితర ఆసుపత్రుల నుంచి వైద్యులతోపాటు 200 మంది సిబ్బంది పని చేస్తున్నారన్నారు. ఆసుపత్రి పూర్తిగా అందుబాటులో వచ్చిన తర్వాత సుమారు 3వేల మంది సిబ్బందితో సేవలు కొనసాగుతాయని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల్లో ఎవరికైనా ఎమర్జెన్సీ అయితే ప్రస్తుతం 3 అంబులెన్సులను అందుబాటులో ఉంచామని చెప్పారు.

పేషెంట్లకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

FOR SALE ఆంధ్రజ్యోతి Daily JOBS CLASSIFIEDS

WANTED

★ టైలర్స్ కావలెను. ప్యాంట్, షర్ట్ వర్కర్స్ మరియు హెల్పర్స్ కావలెను. సంప్ర: **9553400696, 8106273762,** హైదరాబాద్. AJH-1437

★ **Walk-in Interviews** for Experienced Lady Teachers to teach Mathematics and English (VI to X), Social Studies and English (1 to V). Spoken English is must. GEETA HIGH SCHOOL (Estd 1987) ALWAL. 9948873748; 9397085958 AJH-276659

SERVICES

★ కోర్టు కేసులతో బాధపడుతున్నారా? మీ కేసులు మీరే Solve చేసుకోండి. DLSA ద్వారా ఉచిత న్యాయవాదిని అపాయింట్ చేసుకోండి. మీకు న్యాయ సలహాలు ఇస్తాము. Gayatri Legal Services (Since 25years) LB. Nagar, Hyd All over TS & AP ఫోన్: 7893011777 AJH-15997

PLOT FOR SALE

★ **Uppal Peerzadiguda** Main Road (100 feet) 600 Sq.yards. N/F, Commercial, Size: 50x108, Open Plot for sale. Ph: 9391036760 AJH-1188

CHANGE OF NAME

★ **I, SWETHA CHANDRASHEKAR (Old Name),** Plot No.1, Vishwambhar Sparkle, Hydernagar, Miyapur, Rangareddy, T.G. have changed my name from **SWETHA CHANDRASHEKAR TO SWETHA PRAVEEN GOTTIPARTI (New Name), W/o. PRAVEEN KUMAR GOTTIPARTI** in all my Records. AJW-282551

FLAT FOR SALE

★ RTC Cross Roads, 2BHK 1050 SQ FT N/F 55L. Nallakunta 2BHK 1030 SQ FT 55L. **Contact: 8688442736, 9281404284** AJH-03473

★ **GUDIMALKAPUR,** Mehdipatnam, SSVG Complex 3BHK, 2nd Floor, 1900Sft. 60Ft. Main Road 95 Lakhs. Cont. S.K.G.U. Real-Estate. Ph: 8555034270/ 9949589923 AJH-15843

★ **For Immediate Sale.** Complete Apartment/ Individual Flat Having Municipal Approval/Banks Approval Tax Clearance Plot Area 2700sq.ft Stilt Floor With 8Car Parking Area Total Slab Area 2200 Each Floor 2BHK 2Flats Each Flat 1100sq.ft With Common Area Semifurnished Apartment, Bedroom, Cupboards and modular kitchen At Bandlaguda Jagir, Block-A, P&T Colony. Under GHMC With 24hr. All Facilities, Watchmen, Lift Water Tap/Bores, Power Backup, CCTV Good Connectivity, Near Outer Ring Road, Like Super Markets, Schools, Banks, Hotel. Contact:Anwer Hussain-8861142487 AJH-1424

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ADVT
క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
99859 21380, 99859 21386 97036 18806

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTER TAINMENT
4 లైన్ల ప్రకటన కేవలం రూ. 700/- GST 5% Extra
ప్రతి అదనపు లైన్‌కు రూ. 150/-
ప్లాట్ నం. 76, లక్ష్మీనగర్ కాలనీ, హుడా హైట్స్, రోడ్ నం. 70, జూబ్లీహిల్స్, హైదరాబాద్
సెల్: 9985921380 / 9985921386 9703618806 / 9985406505

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

అసెట్ రికవరీ శాఖ
10-1-1199/2, PTI బిల్డింగ్, 3వ అంతస్తు, A.C. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 8919422100, 9160006393,
ఇ-మెయిల్ : AssetrecoveryBranch.Telangana@bankofindia.bank.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) మరియు 9(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002 క్రింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

SARFAESI చట్టం, 2002 మరియు అందులో రూపొందించబడిన నియమాల క్రింద ఈ అమ్మకం ప్రకటన జారీ చేయడానికి మరియు అమ్మకం యొక్క అన్ని హక్కులను వినియోగించుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు దిగువ వివరించబడిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన దిగువ వివరించబడిన బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నదో అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"అక్కడ ఉన్నది ఉన్నట్లు"** ప్రాతిపదికన **26.05.2026** తేదీన **ఇ-వేలం** ద్వారా విక్రయించబడునని మీకు / రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

1) సాధారణ ప్రజానీకం మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు ఏదేని ఆస్తి కొనుగోలుకు సంబంధించి బిడ్‌లో పాల్గొనుటకు ఏదేని విచారణ కొరకు మరియు ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయాల కొరకు (నియమ నిబంధనలో తెలిపిన విధంగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహా) లేదా ఏదేని విచారణ వివరాలు పొందుటకు పైన తెలిపిన శాఖను సంప్రదించవలసినదిగా సూచించబడుచున్నారు. 2) మూడవ పార్టీలకు చెల్లించవలసిన ఏదేని దాని కొరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని మూడవ పార్టీతో సాధారణ ప్రజానీకం ఆసక్తిగల కొనుగోలుదారులు/ ఏవేని చర్యలు/వ్యవహారాలు జరిపితే దానికి బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు/ జవాబుదారీ కాదు అని సాధారణ ప్రజానీకం/ ఆసక్తిగల కొనుగోలుదారులను హెచ్చరించడమైనది. అది వారి సొంత బాధ్యత మరియు వ్యయ ప్రయాసలపై నిర్వహించుకొనవచ్చును. 3) బిడ్డింగ్ ప్రాసెసింగ్ కోట్ చేసిన వారి అంతిమ బిడ్ మొత్తాన్ని మాత్రమే బ్యాంకుకు ఆస్తి యొక్క సఫలీకృత బిడ్డరుచే మొత్తం చెల్లించబడాలని కూడా తెలియజేయడమైనది (నియమ నిబంధనల ప్రకారం) + వర్తించు పన్నులు (అమ్మకం సర్టిఫికెట్ నమోదు నిమిత్తం TDS, స్టాంపు సుంకం, చార్జీలు/ఫీజులు బిడ్డరుచే విడిగా చెల్లించబడాలి. 4) ఏదేని SRO వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి బ్యాంకుకు తెలియని ఏదేని నిషేధం ఉన్నదేమోనని ఆస్తి నమోదు గురించి తమకుతాము కొనుగోలుదారులు సంతృప్తి చెందవలెను. 5) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు ఆస్తిపై ఏవేని చట్టబద్ధమైన / ప్రభుత్వ / మునిసిపాలిటీ క్లెయిమ్‌లు అనగా ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటీ, వాటర్, వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణ బకాయిలు లేదా ఏవేని ఇతర బకాయిలు మొదలగు వాటి గురించి వివరాలు పొందవలెను మరియు తమకుతాము సంతృప్తి చెందవలెను. 6) సదరు ఇ-వేలం ఆస్తి / ఆస్తులకు సంబంధించి భవిష్యత్‌లో ఏవేని వ్యాజ్యాలు ఎదురయ్యే విషయంలో సదరు వేలం అట్టి వ్యాజ్యం ఫలితానికి లోబడి ఉంటుందని కాగోరు బిడ్డర్లు గమనించవలెను. 7) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు సరియైన / స్వతంత్ర విచారణ చేసుకోవలెను.

అమ్మకం తేది & సమయం : 26.05.2026న ఉ. 11.00 గం.ల నుండి సా. 5.00 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు బహుళ విస్తరణలతో)

క్ర సం | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరుతో పాటు మిగులు బకాయి వివరాలు

1. శ్రీ కొల్లూరు సాంబశివరావు, తండ్రి వెంకటేశ్వర్లు (రుణగ్రహీత), శ్రీ కొల్లూరు నాగ వెంకట సాయి కుమార్, తండ్రి కె. సాంబశివరావు (సహ-రుణగ్రహీత) & శ్రీమతి కొల్లూరు విజయలక్ష్మి, భర్త కె. సాంబశివరావు (హామీదారు), డి.నం.4-1-85/31, కె.హెచ్ కాలనీ, 14వ వార్డు, బాపట్ల, బాపట్ల జిల్లా- 522101. బకాయి మొత్తం **రూ.48,86,697.50** పైసలు + 30.04.2025 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ, ఇప్పటికే ఏమైనా చెల్లించిన మొత్తాలు తగ్గించుకుని బ్యాంక్ మంజూరు చేసిన వివిధ రుణసదుపాయాలకు సంబంధించి వ్యయాలు, ఖర్చులు, కలుపుకుని.
స్థిరాస్తి వివరణ: శ్రీ కొల్లూరు సాంబశివరావు పేరున గల నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల జిల్లా, బాపట్ల సబ్ రిజిస్టర్, బాపట్ల పురపాలక సంఘం, 14వ వార్డు, లొకాలిటీ నం.4, చాకలిపాలెం, డోర్ నం.4-1-89/1 దగ్గర, తూర్పుబాపట్ల తాలూకా, డి.నం.1037/1బి, విస్తీర్ణం ఎకరాలు 1.07 సెంట్లు, ఇందులో 135 చ.గ.లలో 14.74 చ.గ.ల రోడ్డు వెడల్పు చేయబడినది మరియు మిగిలిన స్థలం విస్తీర్ణం 120.26 చ.గ.లతో పాటు నివాస భవనం విస్తీర్ణం 800 చ.అ.లతో అన్ని అనుభోగ హక్కులు.సదరు ఆస్తి సెక్యూరిటీగా కూడా కల్పించబడినది. **ఆస్తి సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** కారుమూరి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, **పశ్చిమం:** కారుమూరి చంద్రశేఖర్ స్థలం, **ఉత్తరం:** పసుపులేటి గణపతి మరియు ఇతరుల స్థలం. **లాటిట్యూడ్: 15054'06.6"N, లాంగిట్యూడ్: 80028'58.9"E**
సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 7557/2021, తేది: 25.10.2021, MOD డాక్యుమెంట్ నం. 7681/2021, తేది.28.10.2021 & MOD డాక్యుమెంట్ నం. 3280/2023, తేది: 25.04.2023 స్వాధీనం: భౌతిక
రిజర్వు ధర : రూ. 54.00 లక్షలు | బయానా : రూ. 5.40 లక్షలు | బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష

2. శ్రీ బింగి తారక్ ప్రభు గౌడ్ తండ్రి బింగి రాజు గౌడ్, ప్లాట్ నం.13, జిఆర్ రెడ్డి నగర్ కాలనీ, కాప్రా, ECIL పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ-500062. బకాయి మొత్తం రూ.**79,59,183.09** + 30.03.2021 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ, ఇప్పటికే ఏమైనా చెల్లించిన మొత్తాలు తగ్గించుకుని బ్యాంక్ మంజూరు చేసిన వివిధ రుణసదుపాయాలకు సంబంధించి వ్యయాలు, ఖర్చులు, కలుపుకుని.
స్థిరాస్తి వివరణ: బింగి తారక ప్రభు గౌడ్ పేరున కలిగిన, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బాకారం వద్ద 3260 చ.అ.లు బిల్టప్ ఏరియా కలిగిన 121.50 చ.గజాలు లేదా 101-59 చ.మీటర్లు మొత్తం విస్తీర్ణం కలిగిన మునిసిపల్ నంబర్లు 1-7-455 & 1-7-456 (PTIN Nos. 10901330033, 1090133004) కలిగిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** లేన్-4'-6" వెడల్పు, **దక్షిణం:** 10'-0" వెడల్పు రోడ్, **తూర్పు:** పొరుగువారి ఇల్లు నం.1-7-457, **పశ్చిమం:** పొరుగువారి ఇంటి నం. 1-7-454.
సేల్ డాక్యుమెంట్ నం.& తేది: 831/2020, తేది 25-02-2020, SRO చిక్కడపల్లి, MOD నం.& తేది: 881/2020 & తేది 27.02.2020, SRO చిక్కడపల్లి. స్వాధీనం: లాంఛనప్రాయ
రిజర్వు ధర : రూ. 72.90 లక్షలు | బయానా : రూ. 7.30 లక్షలు | బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష

3. శ్రీ రెడ్డిమల విజయ కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి అరాల దేవి మహాలక్ష్మి(హామీదారు), బకాయి మొత్తం: **రూ.61,88,239.67** + 30.03.2021 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తాలు తగ్గించుకుని బ్యాంక్ ద్వారా మంజూరు అయిన వివిధ రుణ సదుపాయాలకు సంబంధించి వ్యయాలు, ఖర్చులు కలుపుకుని.
స్థిరాస్తి వివరణ: తెలం